సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
బుధవారం 02 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# కడపకు ఐటి పార్కు

రిమ్స్ పరిసరాల్లో ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు

స్థల పరిశీలనలో ఎమ్మెల్యే, కలెక్టర్

వార్త 2పేజీలో



## మీ సేవలు.. చిరస్మరణీయం

పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు పలికిన కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



5లో

## జిల్లాలో 16 మంది ఎస్ఐల బదిలీ

వార్త 2పేజీలో

వాగు ఆక్రమణలో ముళ్ల కంచను తొలగించిన

## రెవెన్యూ అధికారులు



5లో

# కరువున్నా.. కనికరమేది?



జిల్లాలో 10 మండలాలకే కరవు జాబితాలో చోటు

అధికారుల అనాలోచిత నిర్ణయాలతో నివేదికలు

వాటి ఆధారంగానే ప్రభుత్వ ప్రకటన

క్షేత్రస్థాయిలో దారుణంగా నష్టపోయిన రైతులు

నేరుగా పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి

కడప బ్యూరో - మేజర్ న్యూస్

జిల్లా రైతాంగానికి అడుగడుగునా అన్యాయమే జరుగుతోంది. కరవు మండలాల ప్రకటనలో అది మరోసారి నిరూపితమైంది. జిల్లాలోని 36 మండలాలుండ గా 10 మండలాలను మాత్రమే ప్రభుత్వం కరవు మండలాలుగా ప్రకటించింది. తీవ్ర దుర్భిక్ష ప్రాంతాలను గాలికి వదిలేసింది. వర్షాధారం, డ్రైస్పెల్, గాల్లో తేమ శాతం అంటూ అధికారులు కాకమ్మ కబుర్లు చెబుతున్నా వర్షపు చుక్కకు నోచుకోక ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలు దారుణంగా దెబ్బతిన్న మండలాలకు కరవు మండలాల జాబితాలో చోటు దక్కలేదు. గత ప్రభుత్వం ఒక్క మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించలేదని, తమ ప్రభుత్వమే 10 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించిందని జిల్లా నేతలు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయి పరిస్థితులను విస్మరించి మాట్లాడుతున్నారు. రబీ సీజన్‌లో 30వేల హెక్టార్లలో పంటలు సాగుకు నోచుకోకపోయినా, 14 శాతంపైగా లోటు వర్షపాతం ఉన్నా, సాగైన పంటల్లో 50 శాతం ఎండిపోయినా వారికి పట్టడం లేదు. తద్వారా జిల్లా రైతులు దారుణంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలను కోల్పోతున్నారు.



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి (ఫైల్)

రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. రబీ సీజన్‌లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని జిల్లాలో 10 మండలాలను కరువు జాబితాలో చేరుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో మైలవరం, మైదుకూరు, దువ్వూరు, బ్రహ్మంగారిమఠం, ఖాజీపేట, చాపాడు, (మిగతా 2లో..)

పాత కలెక్టరేట్ భవనాలను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

పోటీ పరీక్షల సంసిద్ధం అయ్యే విద్యార్థులు కోసం బీసీ భవన్‌ను మరింత వినియోగంలోకి మిగతా 2పేజీలో



## ఇది మీ.. సంక్షేమ ప్రభుత్వం

ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి

వార్త 4పేజీలో





## సీమలో "అరుణాచలం"

ఆధ్యాత్మిక పర్యాటక రంగంగా మార్చాలి

శివ కేశవులు వెలిసి ఉన్న క్షేత్రం

ఆలయంలో ఉట్టిపడుతున్న శిల్పకళా నైపుణ్యం

చరిత్రకు అద్దం పట్టిన పుష్పగిరి

4లో

# కరవున్నా.. కనికరంమేది..?

(మొదటి పేజీ తరువాయి)

కాశినాయన, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, తొండూరు మండలాల్లో కరువు తీవ్రత అధికంగా ఉన్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ముఖ్యంగా వర్షాధారం, డ్రైస్పెల్, గాల్లో తేమ శాతం, ప్రాజెక్టుల్లో నీటిమట్టం తదితర వాటిని పరిశీలించారు. పంటల సాగు విస్తీర్ణం, పం ట దిగుబడులు దిగుబడులు, ధరలు తగ్గి రైతులు నష్టపోవటం వంటి నిబంధనలను పరిగణనలోకి తీసుకుని జిల్లా అధికారులు రూపొందించి పంపిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ మండలాలను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రబీలో పంటల సాగు పరిస్థితిని గమనించిన జిల్లా అధికారులు పది మండలాల పేర్లు ప్రతిపాదించారు. దీంతో విమర్శలు మొదలయ్యాయి. వాస్తవానికి ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో జిల్లాలో తీవ్ర వర్షాభావం చోటు చేసుకుంది. జిల్లా సాధారణ వర్షపా తంలో 14 శాతం పైగా లోటు ఏర్పడింది. వరి, పత్తి, జొన్న, మినుము, కంది, తదితర 18 రకాల పంటల సాధారణ సాగు విస్తీర్ణం బాగా తగ్గింది. రబీలో 1,42,988 హెక్టార్లు సాగుకావలసి ఉండగా 1,12, 003 హెక్టార్లు సాగైనట్లు అధికారులు చెబుతున్నారు. 30వేల హెక్టా ర్లలో పంటలు సాగుకు నోచుకోలేదు. తీవ్ర వర్షపాత లోటు, డ్రైస్పెల్స్ కారణంగా సాగు చేసిన పంటలు కూడా నిలువునా ఎండిపోయాయి. పెద్దముడియం మండలంలో వర్షపాత లోటుతోపాటు రెండు డ్రైస్పెల్స్ అంటే వరుసగా 40 రోజులకు పైగా వర్షమే పడలేదు. కలసపాడు, తొండూరు, వేంపల్లె మండలాల్లో కూడా ఇవే పరిస్థితులు కనిపించాయి. బద్వేలు, పోరుమామిళ్ల, గోపవరం, అట్లూరు, సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల్లో తీవ్ర వర్షపాత లోటు ఏర్పడింది. 20 రోజులకు పైగా అంటే ఒక డ్రైస్పెల్స్ వర్షపాతమే నమోదుకాలేదు. ఇలా జిల్లా వ్యాప్తంగా సాగైన పంటలు ఎండిపోయాయి. కానీ ప్రస్తుతం ప్రభుత్వం ఏ అంశాలను పరిగణలోకి తీసుకుని కరువు మండలాలుగా ప్రకటించిందో అంతు చిక్కడం లేదు. కేసీ కాలువ పరిధిలో ఆయకట్టున్న దువ్వూరు, మైదుకూరు, ఖాజీపేట, చాపాడు మండలాలు కరవు జాబితాలో చేరాయి. చక్రాయపేట, వేముల, కమలాపురం, ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం తదితర మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నా వాటిని ప్రకటించలేదు. ఇప్పటికే రబీలో సాగు చేసిన మినుము, తదితర పంటలు బాగా దెబ్బతిన్నాయి. వేల ఎకరాల్లో పంటలు దారుణంగా ఎండిపోయాయి. మినుము పం టను రైతులు తమ పొలాల్లోనుంచి తొలగించారు. ఎండినపంటలను స్వయంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డితో కలసి వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ప్రధానంగా కమలాపురం నియోజక వర్గంలోని వల్లూరు, కమలాపురం, యర్రగుంట్ల, వీరపునాయనిపల్లి మండలాల్లో ఈపరిస్థితి కనిపించింది. మినుము, బుడ్డశనగ, వేరుశనక పంటలు ఎండిపోయాయి. రైతుల ఇబ్బందులు, నష్టపోయిన విధానాన్ని ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళారు. కానీ అధికారులు ఈ నియోజక వర్గంలోని ఒక్క మండలాన్ని కూడా ప్రతిపాదించలేదు. అధికారులు చెబుతున్న వర్షాధారం, డ్రైస్పెల్, గాల్లో తేమ శాతం వంటివి పరిగణలోకి తీసుకున్నా ఒకటి, రెండు మినహా జిల్లాలోని అన్ని మండలాలు కరువు ప్రాంతాలుగా ప్రకటించవలసి వచ్చేది. కానీ అలా జరగలేదు. కరవు మండలాలుగా ప్రకటిస్తే రైతులకు కాస్త ఉపశమనం కలుగుతుంది. పెట్టుబడి రాయితీ, తిరిగి పంటల సాగుకు అవసరమైన విత్తనాలకు రాయితీ, అవసరమైన చోట పశుగ్రాసం పంపిణీ, పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉంచడంతో పాటు బ్యాంకుల్లో తీసుకున్న రుణం రీషెడ్యూలు చేయడం వంటి ప్రయోజనాలు కల్పిస్తారు. అందువల్ల ప్రభుత్వం జిల్లా అధికారులు పంపిన నివేదికల ఆధారంగా కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని కరవు మండలాలపై పునరాలోచించాలని జిల్లా రైతాంగం కోరుతోంది. మరోవైపు వామపక్షపార్టీలు రైతులకు మద్దతుగా నిరసన బాట పట్టాయి.

## పాత కలెక్టరేట్ భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పాత రిమ్స్, పాత కలెక్టరేట్లోని ప్రాంగణాలను,భవనాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పాత రిమ్స్ లోని ఖాళీ స్థలాల ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం పాత రిమ్స్ వెనుక భాగంలో నూతనంగా నిర్మించిన బీసీ వెల్ఫేర్ భవనాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారితో కలిసి మీటింగ్ హాలు ,తరగతి గదులు, ఇతర రూములను పరిశీలించారు. బీసీ వెల్ఫేర్ భవన్ ఫండ్స్, మెయింటెనెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు.బీసీ వెల్ఫేర్ భవనాన్ని మరింత వినియోగం లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పాత కలెక్టరేట్ లోని ప్రాంగణాలను, గదులను పరిశీలించి అక్కడి గత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, బి.సి వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సమస్యను పరిష్కరించండి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేసవికాలం ప్రారంభంలోనే వేంపల్లి మండలంలో తాగునీరు, సాగునీరు సమస్యలు తలెత్తాయి. వేంపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కడపజిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి దృష్టికి రాగా ఆయన తన సొంత నిధులతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈ విషయాన్ని బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన బోర్లు వేయించి తాగునీటి సమస్య లేకుండా పరిష్కారానికి కృషి చేశారు. అలాగే చింతలమడుగుపల్లె, ముచ్చుకోన తదితర ప్రాంతాలకు చెందిన రైతులు సాగునీటి సమస్య నెలకొందని జయరామిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు . కొన్ని బోర్లలో నీటి మట్టం తగ్గగా, మరికొన్ని బోర్లు ఎండిపోయాయని రైతులు తెలిపారు. పొలాల్లో కొత్త బోర్లు వేసినప్పటికి నీరు పడకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు చెల్లించి ట్యాంకర్ల ద్వారా నీటిని తోలుకుంటూ తమ పంటలను కాపాడుకుంటున్నామని తెలిపారు. గిడ్డంగివారిపల్లె పంప్ హౌస్ ద్వారా ముచ్చుకోన చెరువుకు నీరు వస్తే బోర్లలో నీటి శాతం పెరుగుతుందని రైతులు తెలిపారు. ఈ విషయాన్ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , తుంగభద్ర ప్రాజెక్టు హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు జయరామిరెడ్డి తెలిపారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపినట్లు జయరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు చెన్నక్రిష్ణారెడ్డి, బాలుడు, నారాయణ స్వామి, ఆదిత్యా రెడ్డి, ఆంజనేయులు, సింగారెడ్డి రమేష్ రెడ్డి , యార్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో నిరసనను జయప్రదం చేయండి

### ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధన కోసం కలెక్టరేట్ల దగ్గర చేపట్టిన నిరసనను జయప్రదం చేయాలని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ సిపియస్,జిపియస్,యుపియస్ లను రద్దుచేసి ఓపియస్ అమలు చేసే విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తప్పుపట్టారు. ఓపియస్ అమలు తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయాన్ని అంగీకరించబోమన్నారు. పన్నెండవ పీఆర్సీ గడువు సమీపించి రెండు సంవత్సరాలు కావస్తున్నందున వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి,30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. అదేవిధంగా 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు ఓపియస్ అమలు చేసే విషయంలో తాత్సారం చేయడం సరికాదన్నారు.వెంటనే వీరికి ఓపియస్ అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పదకొండవ పీఆర్సీ బకాయిలతో పాటు,డిఎ అరియర్స్,పెండింగులో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులను చెల్లించాలన్నారు.జిల్లా యూనిట్ గా కారుణ్యనియామకాలను కలెక్టర్ పూల్ ద్వారా త్వరితగతిన చేపట్టాలన్నారు.ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలయ్యేలా 72,73,74 జివోలను అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.హైస్కూల్ ప్లస్ లను కొనసాగించాలన్నారు. తెలుగు, ఇంగ్లీషు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం, రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు సుకుమార్, బాలరాజు, కస్తూరి శ్రీనివాసులు జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీనివాసులు,ఆనంద్ మండలబాధ్యులు పుల్లయ్య, సిద్దారెడ్డి జయరామిరెడ్డి, బి.శ్రీనివాసులు,పీర్ భాష,గురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరిమిమిరెడ్డి నారాయణ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి

**వేంపల్లె, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వేంపల్లి మం డల పాత్రి కేయుడు అమర్ నాథ్ రెడ్డి తండ్రి కరిమి రెడ్డి నారాయణ రెడ్డి మంగళ వారం అనారోగ్యం, వృద్ధా ప్యం కారణాన స్వర్గస్థులయ్యారు. ఈ విషయం తెలిసిన రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతి నిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి వేంపల్లి మండలం, పాములూరు గ్రామంలో నారాయణ రెడ్డి స్వగృహం లో నారాయణ రెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్రాత్మ కు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన కుమారులు అమర్ నాథ్ రెడ్డి, ఆది నారాయణ రెడ్డిలను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.తులసి రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వినయ్, నాగరాజు, అయిచర్ రమణ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

## జిల్లాలో 16 మంది ఎస్ఐల బదిలీ

### డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న 16 మంది సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ డీఐజీ కోయ ప్రవీణ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కడప డిఎస్‌బిలో పనిచేస్తున్న ఎస్సై పి.హైమావతి జమ్మలమడుగు పిఎస్ కు, జమ్మలమడుగులో పనిచేస్తున్న ఎస్సై టీ.కల్పనను కడప డిఎస్‌బికి, సింహాద్రిపురం పిఎస్ లో పనిచేస్తున్న ఎస్ఐ పి .తులసి నాగ ప్రసాద్‌ను కడప తాలూకా పోలీస్ స్టేషన్‌కు, కడప తాలూకా పీఎస్‌లో పనిచేస్తున్న కె. ప్రదీప్ నాయుడును కడప డిఎస్ బి కి, తొండూరు పిఎస్ లో పనిచేస్తున్న ఎస్సై బి.పెద్ద ఓబన్నను వల్లూరు పిఎస్‌కు, కడప డిఎస్‌బిలో పనిచేస్తున్న ఎస్సై బి.అరుణ్ రెడ్డిని ప్రొద్దుటూరు రూరల్ పిఎస్‌కు, కలమల్ల పిఎస్ లో పనిచేస్తున్న ఎస్ఐ మహమ్మద్ రఫీ ని సిద్ధవటం పిఎస్ కు, కలమల్ల పిఎస్ లోనే విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఎల్. తిమోతిని కలసపాడు పీఎస్ కు, కడప రిమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై యు.వైజయరాములును కలమల్ల పిఎస్ కు, కడప డిఎస్ బి లో పనిచేస్తున్న వి. మల్లికార్జున రెడ్డిని కడప వన్ టౌన్ పిఎస్ కు,బద్వేల్ లో ఎస్సైగా పనిచేస్తున్న జె .రవికుమార్ ను సింహాద్రిపురం పిఎస్ కు, కొండాపురం పిఎస్ లో ఎస్సైగా నిధులు నిర్వహిస్తున్న ఏ.విద్యాసాగర్ ను కమలాపురం పిఎస్ కు,కమలాపురం పిఎస్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న యు. ప్రతాపరెడ్డిని కొండాపురం పిఎస్‌కు, కడప విఆర్‌లో ఉన్నటువంటి కే జయరామిరెడ్డి ఆర్ పి ఎస్ ఐ ని బద్వేల్ యు జి పి ఎస్ కు, కడప విఆర్‌లో ఉన్నటువంటి ఎస్.శ్రీనివాసులు ఆర్పి ఎస్ఐని కడప డిఎస్ బి కి బదిలీ చేశారు.

## అవినీతి రహిత సమాజం కోసం ప్రశ్నించే యువత ముందుకు రావాలి

### ఆర్ఎఫ్ఆర్టిఐ వ్యవస్థాపక అధ్యక్షుడు - పాపిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజల నోట ఏదో ఒక సందర్భంలో అవినీతి, లంచాలు గురించి మాట్లాడుకుంటూనే ఉంటారు ప్రజలు అవసరాల కోసం వారి పనులు చేయించుకునేందుకు అధికారులకు లంచం ఇచ్చి పనులు చేయించుకుంటూ ఉంటారని అలా లంచం ఇవ్వడం వల్ల అధికారులు చేయాల్సిన పనులకు ప్రతి ఒక్కర దగ్గర లంచాలు తీసుకునే పరిస్థితి ఏర్పడుతోందని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడుతోందని అందుకోసం సమాజంలో అవినీతినీ రూపుమాపేందుకు అవినీతి రహిత సమాజం కోసం రైట్ టు ఫోరం ఫర్ ఆర్ టి ఐ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఫోరం ఫర్ ఆర్టిఐ వ్యవస్థాపక అధ్యక్షుడు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో లంచాలు తీసుకునే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉందనీ ప్రజల పన్నులతో వేల రూపాయలను జీతాలుగా తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజా ప్రతినిధులు అవినీతి కూపంలో చిక్కుకుపోతున్నారని సమాజంలో నీతిగా నిజాయితీగా సేవలు అందిస్తున్న వారిని గుర్తించి వారికి మద్దతును ఇస్తామని నేటి తరం అలాగే రాబోయే తరాలకు నిజాయితీగా పనిచేసే అధికారుల అడుగుజాడల్లో నడిపించే విధంగా సమాజానికి ఆర్ ఎఫ్ ఆర్ టిఐ సంస్థ పరిచయం చేస్తోందని సమాజంలో మార్పు కోసం నిత్యం కార్యక్రమాలతో ఆర్ఎఫ్ ఆర్టిఐ సంస్థ ముందుకు సాగుతోందని సమాజంలో నిజాయితీగా పనిచేసే అధికారులు ఎంతోమంది ఉన్నారని అలాంటి వారిని ప్రభుత్వ శాఖల వారీగా గుర్తించి ప్రతి సంవత్సరం ఘనంగా సన్మానిస్తామని ప్రజా ప్రతినిధులను, వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్న యువ రైతులను సమాజానికి పరిచయం చేస్తామన్నారు నేటి సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అవినీతి రహిత సమాజం కోసం ప్రశ్నించే యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఈనెల 4 నుంచి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** వైకల్య ధ్రువపత్రాల జారిని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 4 నుంచి ప్రారంభిస్తుంది ఏప్రిల్ మే జూన్ నెలలో పరీక్షలు చేయించుకొనుటకు మీ సేవ కేంద్రాల్లో నమోదు చేయించుకోవచ్చు వివరాలు కొరకు మీ సేవ కేంద్రం 949448847 నెంబరును సంప్రదించాలన్నారు.

## మైదుకూరు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏర్పాటు



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** కడపజిల్లా మైదుకూరులో అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ 2025-2026 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మంగళవారం మైదుకూరు కోర్టు కంప్లెక్స్ నందు ఉన్న అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ కార్యాలయం నందు అడ్వకేట్స్ సర్వసమావేశం జరిగింది. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా సోమేసుల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా ఆకుల వెంకట శివరామ్, సహాయ కార్యదర్శులుగా చిలుంగారి కృష్ణమూర్తి, మహిళా కార్యదర్శులు గా షేక్ తహసీన్ భాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామిశెట్టి శ్రీనివాసులు, జ్వాలా నరసింహ శర్మ ఎజిపి, కామానూరు శ్రీనివాసులు, పి. వి. నారాయణ రెడ్డి, మూలే నాగిరెడ్డి, కోనేటి శ్రీనివాస్ మాజీ ఏజిపి జె. కె. చారి, జె. రవిశేఖర్,శ్రీ బాలవేంకటయ్య, టి. పట్టాభి రాముడు, షేక్ ఇమామ్ భాష, చిలుంగారి పుల్లయ్య, సోమేసుల శివరామ కృష్ణ, మాదం మునిరత్నం, కొట్టె జయరాం, నానుబాల శ్రీనివాస్, అబ్దుల్లా, కరీముల్లా, పోలుదాసు దేవేంద్ర కుమార్, వీరాంజనేయులు, కుమారి సుచిత్ర, బాబయ్య, బి. కె. శ్రీనివాస్, పి. రాఘవ రెడ్డి, గూడు బాయ్ తదితర అడ్వకేట్స్ పాల్గొన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అడ్వకేట్స్ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి



కడప, మేజర్‌న్యూస్ : పదవ తరగతి పరీక్షలు మార్చి-2025కు సంబంధించి ఈరోజు అనగా 01-04-2025వ తేది (సాంఘీక శాస్త్రం) పరీక్ష కడప జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరిగింది. జిల్లాలో 161 సెంటర్స్‌లలో రెగ్యులర్ 27,768 మందికి గాను 27,624 మంది హాజరు అయ్యారు. 144 మంది గైర్హాజరు అయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 22 మందికి గాను 19 మంది హాజరు అయ్యారు. 3 మంది గైర్హాజరు అయ్యారు. 84 సెంటర్లకు సిట్టింగ్ స్క్వాడ్‌లను కేటాయించబడినది. 7 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 50 సెంటర్స్‌లను, కడప జిల్లా నోడల్ ఆఫీసర్ బి. మధుసూధనరావు 4 సెంటర్స్, జిల్లా విద్యాశాఖాధికారి యస్. షంషుద్దీన్ 5 సెంటర్లను పరిశీలించారు. ప్రశాంత వాతవరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి యస్. షంషుద్దీన్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినవని ఎంఈఓ మస్తాన్వలి తెలిపారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు చక్కగా పరీక్షలు రాశారని అందుకు సహకరించిన బాలుర బాలిక ఉన్నత పాఠశాలల చీఫ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సీ మాలినినీ, అలాగే బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీజే కవితలను ఇన్విజిలేటర్లను పోలీసులను ఆయన అభినందించారు. .

## వృద్ధాప్య పింఛన్ పంపిణీ చేస్తున్న ఎస్ఎండి షబ్బీర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ మాట్లాడుతూ భర్త చనిపోయిన తర్వాత మరుసటి నెలలోనే భార్యకు పెన్షన్ చేరే విధంగా నిర్ణయం తీసుకోవడం మంచి నిర్ణయమని గత వైసిపి ప్రభుత్వం నందు 1వ తేదీన అనుకోని కార ణాల వల్ల తీసుకొని ఎడల ఆ పెన్షన్ మరిసిటి నెలలో పెన్షన్ దారులకు ఆ నెల పెన్షన్ ఇచ్చేవారు కాదు మన టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏదైనా కారణాలు చేత రెండు నెలల పింఛన్ తీసుకోకపోయినా ఆ రెండు నెలలది కలిపి మూడో నెలలో మూడు నెలల పెన్షన్ తీసుకునే విధానం ఈ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని అమలు పరచడం వృద్ధులకు వికలాంగులకు ఇదొక వరమని కొనియాడారు. పుల్లయ్య తోటలో గత ఫిబ్రవరి నెలలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న మేకల సుబ్బయ్య అనారోగ్యంతో చనిపోయారు. భర్త చనిపోయిన మరసటి నెలలోనే సుబ్బయ్య భార్య మేకల లక్ష్మీదేవికి పింఛన్ మంజూరు చేయించి ఈ ఒకటవ తేదీన 4000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గౌతం, శివయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల గ్రామంలో కుందేళ్ళ పార్వేట



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామంలో ఉగాది పండగ అనంతరం మరుసటి రోజు పార్నం జరుపుకుంటారు అదే రోజు సాయంత్రం కుందేళ్ళ పారాటం జరుపుకుంటారు. లింగాల గ్రామస్తులు ఉదయం అడవికి వెళ్లి ఉలలు వేసి పానంతో ఉండేలా కుందేళు మూడు కుందేళ్ళను పట్టుకొని వచ్చారు. వాటిని ఐదు గంటల సమయంలో లింగాల గ్రామంలోని ఒక మైదానంలో లింగాల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో చుట్టూ జనాలు ఉండి మధ్యలో కుందేలును విడుస్తారు. అవి చుట్టూ తిరుగుతూ ఆ గ్రామస్తులను ఆనందింప చేస్తూ పరిగెత్తుకుంటూ వెళుతూ ఉంటాయి. ఆ గ్రామస్తులను దాటి అడవికి వెళితే వదిలేస్తారు. ఎవరైనా ఆ కుందేలను పట్టుకుంటే ప్రాణంతో ఉంటే మళ్ళీ మధ్యలో వదిలేస్తారు. ఇలా పిల్లలు, పెద్దలు యువకులు,ఎంతో సరదాగా ఆనందంగా గడుపుతారు. ఇది ప్రతి సంవత్సరం ఆనవాయితీగా చేస్తున్న పండగ ఆ కుందేళ్ళు తొక్కిసలాడి చనిపోతే ఆ కుందేళ్ళను ఆ గ్రామస్తుల ఆయగాళ్లకు ఇస్తారు. ఇలా ఎంతో ఆనందంగా సరదాగా ఆ గ్రామస్తులు కొనసాగిస్తుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి పనులను వేగవంతం చేయండి

### ఎంపీడీవో మహబూబ్ బీ



కలసపాడు **మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలో ఉపాధి పను వేగవంతం చేయాలని ఎంపీడీవో మహబూబ్ బీ అన్నారు. మంగళవారం తమ కార్యాలయంలో ఈసీ, పీర్ భాషతో మాట్లాడుతూ ఈ వార్షిక సంవత్సరం నుండి ప్రతి ఉపాధి కార్డు ఉన్న కుటుంబానికి వంద రోజులు పనిని కల్పించాలని అన్నారు. అలాగే ఉపాధి పనులు జరిగే చోట వడదెబ్బ తగలకుండా నీడ నీరు ప్రధమ చికిత్స లాంటివి ఏర్పాటు చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. ప్రస్తుతం మండలంలో ఉపాధి కూలీల శాతం పెంచాలని ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు వేగవంతం చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## మహా ధర్నా జయప్రదం చేయాలి

### మిగతా అధ్యాపకుల మాదిరిగా జీఓ 110 ని అమలు చేయాలి
### గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఈనెల 7,8 వ తేదీల్లో చేపట్టబోయే మహా ధర్నా ని జయప్రదం చేయాలని గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ పిలుపునిచ్చారు.మంగళవారం ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి సారించి వెంటనే వీటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 గెస్ట్ ఫ్యాకల్టీకీ ఏ విధమైన హెూదాతో పాటు మార్పు జరిగిందో, అదేవిధంగా తమ గెస్ట్ ఫ్యాకల్టీ నుంచి అసిస్టెంట్ లేదా లెక్చరర్ గా మార్పు చేయాలన్నారు. అలాగే 2018 నుంచి సర్వీస్ కల్పించాలని, మిగతా అధ్యాపకుల మాదిరిగానే తమకు జీఓ 110 వర్తించేలా అమలు చేయాలని కోరారు. అందుకు సంబంధించి ఆర్జియూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ లు రెండు రోజుల పాటు జరిగే మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని, తమ సమస్యల పట్ల ఆర్జియూకేటీ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాధర్నా నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద చేపట్టడం జరుగుతుందన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం

### సామరస్యంగా ఉండాలని ఎస్ ఐ సూచన



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి ప్రజలు సామరస్యంగా ఉండాలని రాజుపాళెం ఎస్ఐకె. వెంకటరమణ సూచించారు మంగళవారం మండల పరిధిలోని వెలవలి గ్రామంలో సైబర్ నేరం,ఫ్యాక్షన్, అసాంఘిక కార్యకలాపాలు, మద్యం తాగి వాహనం నడపడం వంటి అంశాలపైఆ గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు పొలాల వద్ద గేట్లు ఇతర భూ సమస్యలపై రైతులు తగాదా పడకూడదన్నారు ఏదైనా ఉంటే ఆ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు ఫ్యాక్షన్ గొడవలకు దిగుతే వాటి వల్ల జరిగే అనర్థాలను వివరించారు తగాదాల వల్ల కేసులు నమోదై కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుంది అన్నారు అసాంఘిక కార్యకలాపాలకు పాలు పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు సమస్య వచ్చినప్పుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## మంత్రి నిమ్మలతో ఎమ్మెల్యే పుత్తా చైతన్య భేటీ



కడప - **మేజర్‌న్యూస్ :** కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల నాయుడుతో భేటీ అయ్యారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలసి కమలాపురం నియోజకవర్గంలోని ఇరిగేషన్ సమస్యలపై చర్చించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే చైతన్య కోరారు. గత ప్రభుత్వం నియోజక వర్గంలోని సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని మంత్రికి తెలిపారు.

# సీమలో "అరుణాచలం"

## ఆధ్యాత్మిక పర్యాటక రంగంగా మార్చాలి

## శివ కేశవులు వెలిసి ఉన్న క్షేత్రం

## ఆలయంలో ఉట్టిపడుతున్న శిల్పకళా నైపుణ్యం

## చరిత్రకు అద్దం పట్టిన పుష్పగిరి





**వల్లూరు, మేజర్‌న్యూస్:** సీమలో అడుగడుగునా అద్భుత ఆధ్యాత్మికత, భక్తి, వింతలు, విశేషాలతో నిండి పురాణ, ఇతిహాసాల్లో విరాజిల్లుతోంది. ఈ పుష్పగిరి క్షేత్రం ఒకప్పుడు గిరి ప్రదక్షిణ కు ఆలవాలమై, భక్తులు ఆ కొండ చుట్టూ తిరుగుతూ మొక్కులు తీర్చుకొంటూ వుండేవారని శాసనాలు చెపుతాయి. ఈ ఆలయంలో సాంప్రదాయ. పురాతన శిల్పకళ నైపుణ్యం అబ్బుర పరుస్తుంది. ఒంపులు తిరిగిన పెన్నా నది కనువిందులు ఒడ్డునే ఆలయ నిర్మాణం ఎత్తయిన గాలిగోపురాలు చరిత్రకు అద్దం పట్టే విధంగా దర్శనమిస్తుంది. ఈ ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక రంగంగా తీర్చిదిద్దాలని ఈ ప్రాంత ప్రజలు భక్తులు కోరుతున్నారు. తమిళనాడులోని అరుణాచలం తరహాలోనే ఈ పుష్పగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. 11 కిలోమీటర్ల మేర భక్తులు గిరి ప్రదక్షణ చేస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా కడప నగరానికి 16 కిలోమీటర్ల దూరం వల్లూరు మండలంలో పుష్పగిరి క్షేత్రం ఉంది. శివకేశవులు ఇద్దరు సమానమేనని చెప్పటానికి ఒక సజీవ సాక్ష్యం, రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచింది. పినాకిని (పెన్న) పాపాగ్ని (గుండేరు) వక్కిలేరు (వల్కల) మాండవి అను ఐదు నదుల సంగమం ఈ పుష్పగిరిక్షేత్రం, ఆలయంలో మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవు యాత్రికుల కోసం క్యాటేజీలు మరికొన్ని ప్రాథమిక వసతులు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక రంగంగా తీర్చిదిద్దితే అన్ని రకాల వసతులు సమకూరుతాయి. ఇక్కడే ఆది నిమ్మాయపల్లె డ్యాంలో బోటింగ్ ఏర్పాటు చేస్తే పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుంది. పుష్పగిరి ఆలయం ప్రస్తావన మూడవ శతాబ్దం నుంచే ఉందని, లభించిన శాసనాల చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఇక్ష్వాకుల రెండవ రాజైన వీరపురుదత్తుని మేనకోడలు, భోధి శ్రీ (సన్యాసి లేక ఉపాసిక) పుష్పగిరి 232వ సంవత్సరంలో ఒక సత్రాన్ని కట్టించినట్లు నాగార్జునకొండ శాసనం ద్వారా తెలుస్తోంది. పుష్ప గిరి క్షేత్రంలో ఒక చోళ రాజు 108 శివలింగాలను ప్రతిష్టించాడట, పుష్పగిరిలో లభించిన శాసనాల ద్వారా చాలామంది రాజులు పుష్పగిరి అభివృద్ధికి పాటుపడ్డారని తెలుస్తోంది. పుష్పగిరి కిరాష్ట్ర కూటములు చోళులు పల్లవులు విజయనగర రాజుల కాలంలో అత్యంత వైభవంగా ప్రసిద్ధి చెందింది...

**పుష్పగిరికి ఆ పేరు ఎలా వచ్చిందంటే**





చరిత్ర ఆధారంగా గరుడుడు స్వర్గలోకం నుంచి అమృత కలశం తీసుకు వెళ్తుండగా ఇంద్రుడు అడ్డగించాడు దీంతో అమృత కలశం లోని కొన్ని చుక్కలు భూలోకంలోని పినాకిని నదిలో పడ్డాయి ఒకనక సమయంలో ఒక రైతు తన వృషభాలకు దాహం తీర్చుకోవడానికి ఈ ప్రాంతానికి తీసుకువచ్చాడు అమృత చుక్కలు ఉన్న ఈ ప్రాంతంలో నీటిని ఆ ఎద్దులు సేవించడంతో వృద్ధాప్యంలో ఉన్న ఆ వృషభాలు కాస్త యవనంగా తయారయ్యాయి వీటిని చూసి ఆశ్చర్యపోయిన ఆ రైతు తాను సేవించి యువకుడిగా మారాడు ఆశ్చర్యం కలిగించే ఈ విషయాన్ని తన ధర్మపత్నికి చెప్పాడు ఆమె కూడా ఆ అమృతచుక్కల నీటిని తాగి యవనవతిగా పరిణామం చెందింది దీంతో ఆ దంపతులు గ్రామంలోని తమ ఇంటికి వెళ్లి కోడల్ని పిలిచారు. ఆ కోడలు వీరిని గుర్తించలేదు కోడలకు జరిగిన విషయం అంతా దంపతులు వివరించారు. ఈ గ్రామంలో ఈ వార్త దావనంలా వ్యాపించింది గ్రామ ప్రజలంతా నీటిని సేవించి యవ్వనంగా పరిణితి చెందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నారద మహర్షి జనన మరణాలకు ముప్పు వాటిల్లేప్రమాదం ఉందని దేవలోకంలోని త్రిమూర్తులకు విన్నవించారు. హరిహరులు వాయుదేవునికి చెప్పారు. వాయుదేవుడు కొండ రాళ్లను అమృత చుక్కల నీటిలో పడి వేయగా అవి తేలుతూ కనిపించాయి. అతని ఆ ప్రయత్నం వృధా అయ్యింది. చివరకు హనుమంతుడు పెద్ద కొండలను పెకలించి తెచ్చి ఆ నీటిలో పడేశాడు. కొండా పుష్పంలా మారింది. తేలుతున్న కొండలను శివకేశవులు ఇద్దరూ తన పాద పద్మములతో గట్టిగా నొక్కి అదిమి పట్టి ఉంచారు. దీంతో ఈ ప్రాంతం పుష్పగిరిగా పేరుగాంచింది. ఈ





ఆలయానికి మరో కథనం కూడా ఉంది శ్రీరామచంద్ర మూర్తి రావణాసురునితో యుద్ధం చేసేందుకు ప్రయాణం చేస్తూ పుష్పగిరి ప్రాంతంలో ఆగారు. ప్రతి దినం ఈ ప్రాంతంలోని వైద్యనాథ స్వామిని పూజించేవారు. పూజ అనంతరం ఈ పూజా పుష్పాలను పెన్నా నదిలో పడి వేసేవారు. అలా పుష్పాలన్నీ కలిసి ఒక గిరి వలె ఏర్పడ్డాయి. ఆ కారణంగా ఈ ప్రాంతానికి పుష్పగిర్రని పేరు వచ్చిందని తెలుస్తోంది. ఈ క్షేత్రం శ్రీశైలం నైరుతి ద్వారం ఆది శంకరాచార్యుడు ఈ చంద్రమౌళీశ్వర లింగాన్ని పూజించారు. శ్రీ విద్యారణ్య మహర్షి శ్రీ చక్రాన్ని స్థాపించడం ప్రత్యేకత వైష్ణవి క్షేత్రాన్ని మధ్య అహోబిలం అని శైవులు మధ్య కైలాసమని అంటారు. తెలుగు రాష్ట్రాల్లో ఏకైక శంకర మఠం ఇదే మఠాలలో మఠాధిపతులు స్థిరంగా ఉంటారు. కానీ ఈ పీఠంలోని మఠాధిపతులు నిరంతరం తిరుగుతూ ధర్మ ప్రచార కార్యక్రమాలలో పాల్గొనడం విశేషం. శ్రీ వైద్యనాథ స్వామి ఆలయం ప్రాంగణం పుష్పగిరి కొండ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంతం మధ్య మొదట తూర్పు వైపు తర్వాత దక్షిణ వైపు పాము ఆకృతిలో ప్రవహిస్తున్న పెన్నా నది ఉంటుంది. కార్తీకమాసం మార్గమాసం ఇతర మాసాలలో ఏకాదశి పౌర్ణమి రోజుల్లో పెన్నా నదిలో స్నానం చేస్తే మోక్షం ముక్తి కలుగుతుందని ప్రసిద్ధి

**పుష్పగిరిలో దర్శనీయ దేవాలయాలు**

పెన్నా నదికి ఎడమవైపు కొండమీద శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం, లక్ష్మీదేవి ఆలయం, సంతానం మల్లేశ్వరాలయం, సాక్షి మల్లేశ్వరాఆలయం, ఆంజనేయాలయం, రుద్ర పాదాలయం పెన్నా నదికి కుడివైపున వైద్యనాథ స్వామి ఆలయం,కామాక్షి దేవి ఆలయం, శ్రీ చక్రం, భీమా లింగేశ్వరాఆలయం, త్రికూటేశ్వరాలయం, కమలేశ్వర ఆలయం, శివాల పల్లెలోని శ్రీ కాశీ విశ్వరాలయం పుష్పగిరి ఆర్చి సమీపంలోని శ్రీ నాగ నాగేశ్వరరాలయం ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇక్కడి ప్రజా ప్రతినిధులు పుష్పగిరి క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక రంగంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు భక్తులు కోరుతున్నారు..



# ఇది మీ.. సంక్షేమ ప్రభుత్వం

**కడప - మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పాలన సాగిస్తున్న మీ కూటమి ప్రభుత్వం, వికలాంగులు, వృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఒకటో తారీకు నే పెన్షన్ అందించి, మీకోసం ప్రభుత్వం అని గుర్తు చేస్తుందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి మంగళవారం ఉదయాన్నే పెన్షన్ దారులకు పెన్షన్ అందించి ఉత్సాహాన్ని నింపారు. పలు డివిజన్లలో సచివాలయ సిబ్బంది ని వెంటబెట్టుకుని ఆమె లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు అందించారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పలుచోట్ల ఏమి చదివావు, ఏమి చేస్తున్నావు అంటూ యువతను ప్రశ్నిస్తూ చిన్నపాటి ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు ప్రయత్నించాలని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కడపకు ఐటి పార్కు

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రమైన కడపలో ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. దీనికి సంబంధించి కసరత్తు మొదలైంది. అందులో భాగంగా మంగళవారం కడప రిమ్స్ సమీపంలోని ప్రభుత్వ భూమిని కడప ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. కడప నగర శివార్లలోని పుట్లంపల్లె పంచాయతీ పరిధిలోని పాలకొండ వద్ద ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించి రికార్డులు, మ్యాపులను పరిశీలించారు. చుట్టూ పక్కల గతంలో ఇతరులకు కేటాయించిన ప్రభుత్వ స్థలాల వివరాలను కూడా జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిశీలించిన భూమి ఐటి పార్కు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు, ఇతర వనరులను సమకూర్చుకునేందుకు ఆ ప్రాంతం చక్కగా ఉందని ఎమ్మెల్యే, కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో.. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి(వాసు), కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కడప తహశీల్దార్ నారాయణ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులందరినీ పర్మినెంట్ చేసి.ఆప్కాస్ సంస్థను రద్దు పరచాలి

## కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా
## మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ డిమాండ్



బద్వేల్ మేజర్ న్యూస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి.ఆప్కాస్ సంస్థను రద్దు పరచాలిఅంటూ పొరుగు సేవల కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని మంగళవారం ఆర్డీవో కార్యాల యం నందు ధర్నా నిర్వహించారు.. ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని తదితర సమస్యల పరిష్కారానికై బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఏవో గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని,ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని, పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్‌కి దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీత భత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదని,ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారని, జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని, కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుల దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధించేవారని, ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దుచేసి, దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని,కానీ ఫిబ్రవరి ఆరో తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశం అందుకు భరోసా ఇవ్వకపోగా ఆప్కాస్ సంస్థను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతుందనే ప్రచారం జరగటం తీవ్ర విచారకరమని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి -సమాన వేతనం,శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని అలా కాకుండా ముందుగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అవసరమైతే రాష్ట్రవ్యాప్త సమ్మెను కూడా నిర్వహించేందుకు వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిన్ని, మస్తాన్ షరీఫ్, యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు గంట శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, కార్యదర్శులు సత్యరాజు, ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, డివైఎఫ్ఐ నాయకులు ఓబుల్ రెడ్డి, యువరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు



# నీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రాముడు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ డి రాముడు స్థానిక మారుతి హాల్ జనరేటర్ సందు నందు నీటి సరఫరా సమస్య వున్నదని తెలుసుకొని వెంటనే స్పందించి అక్కడ గల మోటరు ను రిపేరి చేయించారు.పట్టణము నందు నీటి సరఫరా కు అంతరాయం కలగ కుండా చూస్తామన్నారు.ప్రజలు కూడా ఈ వేసవి నందు నీటిని వృధా చేయకుండా పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మి భార్గవి, మున్సిపల్ డి ఇ చిదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి



కడప - మేజర్ న్యూస్ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, లబ్ధిదారులకు నెల, నెల ఒకటో తేదీనే ప్రభుత్వం పెన్షన్ అందిస్తుందని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 19, 21 డివిజన్ల లో మంగళవారం ఉదయాన్నే గోవర్ధన్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధు లకు, వికలాంగుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ డబ్బులు అందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, పెన్షన్ దారులు పెన్షన్ ఒకటో తారీకు అందగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గత ప్రభుత్వ పాలనను గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలు ప్రజా వ్యతిరేక పాలనపై విసిగి, వేసారి వైసీపీకి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన చంద్రబాబు సూపరి పాలన కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని పథకాలు అమలు అవుతాయని అన్నారు.

# జాకీరుద్దీన్ ను సన్మానించిన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్

చెన్నూరు మేజర్ న్యూస్: మక్కా మదీనా యాత్రకు పోయివచ్చిన ఆత్మీయ మిత్రుడు సంఘం బీడీ జాకీరుద్దీన్‌ను టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి,రాష్ట్ర దూదే కుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్ మాట్లాడుతూ జాకీరుద్దీన్ సమాజంలో పేద ప్రజలకు సేవలందిస్తున్నాడన్నారు. రంజాన్ నెలలో ఎక్కువ అన్నదానం చేశారని తెలిపారు. జాకీరుద్దీన్ తండ్రి నసీరుద్దీన్ నిత్యం దాన ధర్మాలు చేస్తూ ఉత్తమంగా సేవా చేస్తూ సమాజంలో ఉత్తమమైన వ్యక్తిగా జీవిస్తున్నాడన్నారు. రంజాన్‌మాసంలో పవిత్రమైన ఉమ్రా యాత్ర కు వెళ్ళివచ్చిన జాకీరుద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపారన్నారు.



# మంజూరైన పశువుల త్రాగు నీటి నిలువ తొట్లు

పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీకి ఉపాధి హామీ పథకం ద్వారా పశువులు త్రాగటానికి కావలసిన నీటి నిలువ తొట్లు నాలుగు మంజూరైనట్లు చెర్లోపల్లి పంచాయతీ సర్పంచ్ సంగటి పెద్ద గంగిరెడ్డి తెలిపారు. అందులో చెర్లోపల్లికి ఒకటి, పగడాల పల్లి,కి ఒకటి, వేయి నూతుల కోనలో రెండు మంజూరయ్యాయని,, అలాగే మండలంలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో పేరెన్నికగన్న గంగమ్మ దేవాలయం నందు రెండు నీటి నిలువ తొట్లకు ప్రతిపాదనలు పంపడమైనదని, అవి కూడా మంజూరైన వెంటనే త్వరలో పని పూర్తి చేస్తామని తెలిపారు... మంజూరైన నాలుగు నీటి నిలువ తొట్లకు ఒక్కో దానికి 30,000 మంజూరైనట్లు తెలిపారు... మంగళవారం నాడు పగడాల పల్లి ఎలిమెంటరీ స్కూల్ దగ్గరలో నీటి నిల్వ తొట్టికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ ఓబులమ్మ జే.ఈ. నాగ మల్లేశ్వరమ్మ, టిఏలు వెంకటేశ్వరమ్మ, సుబ్బారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగిరెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# మీ సేవలు చిరస్మరణీయం

## పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు పలికిన ఎస్పీ అశోక్‌కుమార్




కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మార్చి నెలాఖరున పదవీ విరమణ పొందిన పి.రాముడు, ఏఎస్ఐ, (కడప వన్‌టౌన్ పి.ఎస్), ఆర్.రాముడు, ఏ.ఎస్.ఐ (కడప వన్ టౌన్ పి.ఎస్), జి.చంద్రశేఖర్, ఏ.ఆర్.ఎస్.ఐ (డి.ఏ.ఆర్, కడప) లను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఆర్.ఐ లు టైటస్, వీరేష్, శివరాముడు, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంక్ సిబ్బంది సేవలు అభినందనీయం : కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ మంగళవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్ లో బద్వేల్ పురపాలక సంఘానికి చెందిన హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ పెట్రోల్ బంక్ సిబ్బంది ఉత్తమ సేవలందించి వ్యాపార అభివృద్ధి లో ముందుకు పోతున్నందుకు కమీషనర్ నరసింహారెడ్డి పెట్రోల్ బంక్ సిబ్బంది కిషోర్ మరియు సిబ్బందిని శాలువాతో సత్కరించడం జరిగింది. పురపాలక సంఘానికి చెందిన పెట్రోల్ బంక్ పై నమ్మకంతో వ్యాపార అభివృద్ధికి సహకరించిన వినియోగదారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది వినియోగదారులు పెరిగేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.




## పెన్షన్ పంపిణీ పర్యవేక్షించిన కమిషనర్

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బద్వేల్ పురపాలక సంఘం లోనీ మడకల వారి పల్లి సచివాలయ పరిధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలోలో పాల్గొన్న బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సిబ్బందికి తెలిపారు.గత నెలలో పెన్షన్ తీసికొని వారు ఈ నెలలో రెండు నెలల ది ఒకేసారి తీసుకోవచ్చు అని తెలిపారు

## రైస్ వ్యాన్లు ఇంటింటికి రావాలి

### ఏపీ ఎమ్మార్పీఎస్, ఆంధ్రప్రదేశ్ దళిత సమైక్య డిమాండ్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలో రైస్ వ్యాన్లు ఇంటింటికి రావాలని ఆంధ్ర ప్రదేశ్ దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఎల్లయ్య ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కడప ఇంచార్జ్ గడ్డం నరసింహ కోరారు. మంగళవారం వారు ఈ విషయమై స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం నందు డిప్యూటీ తహసీల్దార్ సాయినాథరెడ్డి కి వినతిపత్రం అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పిడిఎస్ రైస్ ఇంటింటికి వ్యాన్ ద్వారా వచ్చి రైస్ పంచేవారు అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రొద్దుటూరు పట్టణం లో వారి ఇష్టానుసారంగా స్టోర్ దగ్గరికి వచ్చి తెచ్చుకోండని ప్రజలకు చెప్పడం దుర్మార్గమైన విష యం అని విమర్శించారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు తెలియ పరచినప్పటికీ పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే గత విధానాన్నే కొనసాగించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

## తులసి రెడ్డికి ఘన స్వాగతం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మంగళవారం పెండ్లి మర్రి మండలం గుర్రాల చింతలపల్లి లో పర్యటించారు. ఈ సందర్భంగా పెండ్లిమర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా (మాష్),వెంకట్ రెడ్డి,కొండ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,వెంకట లక్ష్మమ్మ కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మండలంలో కరువు తీవ్రంగా వున్నప్పటికీ ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించలేదని, ప్రభుత్వంతో సంప్రదించి మాటా డి కరువు మండలంగా ప్రకటించేటట్లు చేయాలని తులసి రెడ్డి ని వారు కోరారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తులసి రెడ్డి ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,నాగ రాజు,,వినయ్ తదితరులు పాల్గొన్నారు...

## నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి: డివైఎఫ్ఐ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు తేదీ ప్రకటించాలని నేడు కలెక్టరేట్ వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగు తుందని ధర్నాలో కానిస్టేబుల్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో 2022లో 6100 కానిస్టే బుల్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందని, గడిచి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో తేదీలు ప్రకటించలేదని ఇంతకు నిర్వహిస్తారో లేదో అని చెప్పేసి అభ్యర్థులు అయోమయంలో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కానిస్టేబుల్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి నియామకాలు చర్యలు చేపడతామని నారా లోకేష్ హామీ ఇచ్చారని ఆ హామీ కూడా ఇంతవరకు అమలు కాలేదని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీలు ప్రకటించాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా బుధవారం నాడు కడప కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అభ్యర్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్ సహాయ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఏజెన్సీ వద్దు - ఆప్కాస్ ముద్దు....సీఐటీయూ




జమ్మలమడుగు మేజర్ న్యూస్ :ఆప్కాస్‌ను రద్దు చేస్తే ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్ వ్యవస్థను రద్దుచేసి పొరుగు సేవల సిబ్బందిని ప్రైవేటు ఏజెన్సీలకు కట్టబెట్టే చర్యలు వెంటనే విడనాడి పారిశుధ్యం, ఇంజనీరింగ్ ఎన్.ఎం.ఆర్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్షుడు జి. ఏసుదాస్, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కార్యదర్శి శేఖర్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోకపోవడం అన్యాయమని తెలిపారు. ప్రస్తుతం అప్కాస్ ను రద్దుచేసి ప్రవేట్ ఏజెన్సీలకు ఇవ్వాలనే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. 2008 నుండి అమలులో ఉన్న మినిమం టైమ్ స్కేల్ అమలు సరికాదంటూ కూటమి ప్రభుత్వం జీఓ నెం.2 విడుదల చేయటం దుర్మార్గమన్నారు.1.20 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యో గులు ఉన్న 1 శాతం మార్జిన్‌తో పని చేస్తున్న ప్రభుత్వ రంగ ఆప్కాస్ ను రద్దుచేసి 4 శాతం మార్జిన్ ఇచ్చేలా ప్రయివేటు కాంట్రాక్టర్ల ద్వారా ఉద్యోగులను నియమించేలా తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ విధానంలో ఉంటే కార్మికులకు, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు వచ్చే పరిస్థితి లేదని రూ 100కోట్ల పిఎఫ్ లు బకాయిలను ఎగ్గొట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయక అనారోగ్యం పడిన వారు చికిత్స పొందలేక చనిపోయిన వారిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఆప్కాస్‌ను రద్దు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా తమ జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తా మన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్, అబ్రహం, నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి నాగన్న ,శివ, చంటి, పుల్లయ్య, నటరాజు, సుధీర్, సుబ్బారాయుడు, రాజేష్, పుల్లమ్మ,ప్రభావతి, లక్ష్మి, జయలక్ష్మి, లక్ష్మి, తిరుపలమ్మ,సుశీల కార్మికులు పాల్గొన్నారు.

## కలసపాడును కరువు మండలంగా ప్రకటించాలి

### సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ డిమాండ్




కలసపాడు మేజర్ న్యూస్: తెలుగుగంగ ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల పథకం ద్వారా కాశీనాయన మండలంలో అన్ని చెరువులకు నీటిని అందిస్తూ బద్వేలు నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో రైతుల బాగు కోసం పని చేయాల్సిన రాజకీయ నాయకులు అధికారులు పారకమున్నటువంటి కాశినాయన మండలాన్ని కరువు మండలగా ప్రకటించిన ప్రభుత్వ అధికారులు రాజకీయనాయకులు కలసపాడు మండలాన్ని ఎందుకు ప్రకటించ లేదని సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలసపాడు మండల పరిదిలో ఉన్నటువంటి ఏ ఒక్క చెరువుకు కూడా తెలుగంగ నీరు అందకపోవడం బాధాకరం.మండలానికి వర్షపాతం కూడా చాలా తక్కువగా ఈ మండలంలో నమోదయిందనీ మరి నీటి శాతం అతి తక్కువ గా ఉన్న విషయం సంబంధిత అధికారులు కలసపాడు మండలాన్ని చిన్నచూపు చూడడంలో అంతర్యమేమిటో తెలియాలని డిమాండ్ చేస్తున్నారు ఇప్పటి కైన ప్రభుత్వాధికారులు ప్రజాప్రతి నిధులు ఇప్పటి కైనా ప్రభుత్వ అధికారుల తో చర్చలు జరిపాలని గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే కలసపాడు మండలాన్ని కరువు మండలాల జాబితలో చ్చేర్చాలని రైతులతో కలసి పోరాటం చేసేందుకు సిద్దంగా ఉన్నామని సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.



## సైదాపురం విందు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

తొండూరు మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలం సైదాపురం గ్రామంలో దేవి రెడ్డి మురళీమోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉగాది పర్వదిన సందర్భంగా విందు కార్యక్రమాన్ని మురళీ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు సన్మానం



గోపవరం మేజర్ న్యూస్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.గోపవరం మండలం నందు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు జోగినారాయణరెడ్డి మరియు ప్రభాకర్ రాజులను స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనము నందు మండల ఉపాధ్యాయుల తరఫున ఘనంగా సన్మానించడం జరిగిందని సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు చెన్నయ్య, రఘురాములు మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు పని చేసిన పాఠశాలలు ప్రస్తుతం జిల్లాలోనే ఉత్తమ పాఠశాలలుగా ఉన్నాయని,వారు ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని తెలిపారు. ప్రస్తుతం ప్రాథమికోన్నత పాఠశాల పిపి కుంట ఉన్నత పాఠశాల గాను ప్రాథమిక పాఠశాల సుందరయ్య కాలనీ మోడల్ ప్రాథమిక పాఠశాల గా మార్పు చెందాయని తెలిపారు. సంఘ నాయకులు రవిశంకర్, ఓబుల్ రెడ్డి,నరసింహారెడ్డి, శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, గౌరవించడం మండల సాంప్రదాయమని, ఈ సాంప్రదాయానికి మండలం లోని ఉపాధ్యాయులందరూ సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ చేసిన జోగి నారాయణరెడ్డి,ప్రభాకర్ రాజులు విద్యార్థులకు ఎంతో విలువలతో కూడిన విద్యను అందించారని వారు మండలంలో ఉత్తం ఉపాధ్యాయులుగా పలువురు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవడం సంతోషదాయకమని అన్నారు. కార్యక్రమం లో సంఘ బాధ్యులు గోవిందు,మునయ్య, సతీష్, తిరుపాల్రెడ్డి, రామచంద్రయ్య,రెడ్డి వరప్రసాద్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో దివంగత పల్లె చంద్రశేఖర్ రెడ్డి వారి జ్ఞాపకార్థం 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు మంగళవారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో పంపిణీ చేశారు. పల్లె చంద్రశేఖర్ రెడ్డి తమ్ముడు పల్లె రఘురాం రెడ్డి వారి కుమారులు మౌని వర్ధన్ రెడ్డి అఖిల్ కుమార్ రెడ్డి సహకారంతో దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పల్లె రఘు రాం రెడ్డి మాట్లాడుతూ మా అన్న పల్లె చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం దివ్యాంగులను గుర్తించి గొప్ప మనసుతో ఆలోచించి సరుకులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ దివ్యాంగులకు సరుకులను ఇవ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మి, జ్యోతి, ఎద్దు సుబ్బరాయుడు, ఆసిఫ్, భద్రుడు, రహమతుల్లా, రమేష్ దివ్యాంగులు పాల్గొన్నారు.

# పశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## డ్వామా పీడీ ఆది శేషారెడ్డి



చెన్నూరు మేజర్ న్యూస్ : పశు సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డ్వామా పిడి ఆదిశేషారెడ్డి అన్నారు. ఉపాధి హామీ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంత పశువుల దాహర్తి తీర్చడమే లక్ష్యంగా మండలంలోని కొండపేట గ్రామంలో పశువుల తాగునీటీ తొట్టి నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి పాల్గొన్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మూగ జీవాల కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని పశువులు ఎండకు దాహర్తి తీర్చేందుకు మేతకు వెళ్ళి,వచ్చేటప్పుడు నీరు తాగడానికి వాటికీ తాగునీటి తొట్టి నిర్మించడం జరుగుతుందన్నారు.మండలానికి 9 తాగునీటి తోట్లు మంజూరయారన్నారు.అలాగే ఉపాధి కూలీలు వారి పనిదినాలు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కూలీలకు వేతనం కూడా పెంచడం జరిగిందని తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఏడిఏ శారదమ్మ మాట్లాడుతూ పాడి పశువులున్న ప్రతి ఒక్కరు కూడా పశు భీమా చేపించుకోవాలన్నారు. ప్రభుత్వం పశువులకు బీమా కొరకు రాయితీ కలిగిస్తుందని ప్రభుత్వం ఇస్తున్న రాయితీ మినహా పాడి రైతుల వాట చెల్లించి పశువులకు భీమా పొందాలన్నారు.పశువులకు భీమా ఒక్కసారి కడితే మూడు సంవత్సరాల వరకు వర్తిస్తుందన్నారు. ప్రతి పాడి రైతు పశువులకు, మేకలకు, గొర్రెలకు భీమ తప్పకుండా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్,ఏపీఓ శైలజ, పశువైద్యాధికారి ఎర్రపు రెడ్డి,ఈఓపిఆర్డి సురేష్ బాబు,ఎంపీపి చీర్ల సురేష్ యాదవ్,సర్పంచ్ తుంగా చంద్రశేఖర్,టీడీపీ నాయకులు కే.విజయ భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఐ.శివారెడ్డి,మన్నే మోహన్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.




# ఫ్రైడే- ఫ్రైడే పై అవగాహన కార్యక్రమం

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి వేల్పులలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించి, ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమము ను మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చును. అని ఫ్రైడే- ఫ్రైడే పాటించుట వలన దోమల వృద్ధిని అరికట్టవచ్చు అని, డ్రైడే పాటించు విధానం. -మన ఇంటి లోపల బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గుడ్లు పెట్టును. దోమ గుడ్ల నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును. -లార్వా దోమగా మారక ముందే ఏడవ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి కడిగి ఆరబెట్టవలయును, ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను. మనం సాధారణంగా ప్రతి శుక్రవారం ఇంటిని శుభ్రపరచుకుంటాం అందులో భాగంగా పైన తెలిపిన విధంగా వారము నకు ఒకసారి తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటిని శుభ్రపరిచిన లార్వాదశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఇది ఖర్చు లేని విధానం సులభముగా చేసుకొనవచ్చును. -ఎటువంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణం కలుషితం ఉండదు. -ఊరిలో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించిన యెడల దోమల్ని సమర్థవంతంగా అరికట్టవచ్చని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో సిహెచ్ఓ. వీణాకుమారీ. ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరీ ఆశా కార్యకర్త లక్ష్మి దేవమ్మ పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది అవివాహిత మృతి

## కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం తిరువెంగళపురం గ్రామానికి చెందిన కల్లూరి జయరామిరెడ్డి కుమార్తె రామ తులసి (25) సరియైన పెళ్లి సంబంధాలు రావడంలేదని జీవితం మీద విరక్తి చెంది మంగళవారం తమ ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు పాడుతూ ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. మృతి చెందిన రామ తులసి తండ్రి జయరాం రెడ్డి ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు





# ఘనంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుల జన్మదిన కార్యక్రమం

యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణంలోని కడప రోడ్‌లో ఆర్‌యస్‌యస్ కార్యాలయంలో కేశవ బలిరాం హెడ్గేవార్ జన్మదిన కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జండా ఆవిష్కరించి కార్యకర్తలకు వివరిస్తూ,కేశవ రావు తండ్రి బలిరాం అయన తండ్రి పేరుతొ కలుపుకొని కేశవ బలిరాం హెడ్గేవార్ గా మార్చుకున్న ఆయనా1889 ఏప్రిల్ 1 జన్మిచిన అయన కలకత్తా లో డాక్టర్ పూర్తి చేశారు.కేశవ చదుకున్న చదువు పక్కన పెట్టి నాదేశ ప్రజలు కష్టాలల్లో నెట్టి సంపాదన కొరకు పాకులాడే వాడిని కాదని దేశంలోని మహమహులను కలిస్తే వారందరు కూడా హిందువులను ఒకచోటికి చేర్చాలంటే ఒక త్రాసులో ఒకవైపు కప్పలతో మరోవైపు కప్పలతో తుచ్చినట్టు ఉంటుందని అన్న మాటల్లో పుట్టిన నాగపూర్లో సంఘాన్ని స్థాపించని మహేష్ ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

# కడప ఉక్కు శిలాఫలకాలకే పరిమితమా : ఆర్ఎస్ఓ

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం తక్షణమే సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ కోరారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలుర వసతి గృహం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, 2014 విభజన హామీలో భాగం అయినా రాయలసీమలోని కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి 11 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు పరిశ్రమను శంకు స్థాపనలకు పరిమితం చేసి ఇక్కడి ప్రజానీకాన్ని మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలకే పరిమితమై ఇక్కడి ప్రజానీకాన్ని ఓట్లు సీట్ల కోసం ్డుకుంటున్నారే తప్ప అభివృద్ధి చేయడంలో పూర్తిగా వైకల్యం చెందారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కడప లో వున్న ఏపీజీబీ కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ సంస్థలను కోస్తాకు తరలించడం చాలా బాధాకరం ఇప్పటికే రాయలసీమలోని కొన్ని పరిశ్రమలు మూతపడటం జరిగినది



ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బిజెపి ఎమ్మెల్యేలు మంత్రులు కడప ఉక్కు పరిశ్రమ పైన స్పందించి కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలోని కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకొని పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేసి నిరుద్యోగ యువతీ యువకులకు న్యాయం చేయాలని సీమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని తెలిపారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులను చైతన్యం చేసి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు.

# వాగు ఆక్రమణలో ముళ్ల కంచను తొలగించిన రెవెన్యూ అధికారులు



కాశినాయన మేజర్ న్యూస్ కాసినాయన మండలం గొంటువారిపల్లె గ్రామంలో ప్రభుత్వ వాగును ఆక్రమించి చుట్టూ ముళ్ల కంచ వేసుకున్నారు.ఇదివరకే ఆర్డీవో దృష్టికి గ్రామస్తులు అనేకసార్లు తీసుకెళ్లడంతో మూడు రోజుల క్రితం స్పందించి కాసినాయన తహశీల్దారుకు ఆదేశాలు జారీ చేశారు.ఎంఆర్వో వెంటనే వాగు ఆక్రమనను పరిశీలించి చుట్టూ ఎర్ర జెండాలతో హద్దులు నిర్ణయించి హెచ్చరిక బోర్డులను బాతి వాగును స్వాధీనం చేసుకున్నారు. అయితే సోమవారం కొందరు దుండగులు హెచ్చరిక బోర్డును తొలగించారు. ఈ విషయం బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ దృష్టికి వెళ్లడంతో ...వాగు ఆక్రమణ లో ఉన్న ముళ్ల కంచను వెంటనే తొలగించాలని, హెచ్చరిక బోర్డును తొలగించిన వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాసినాయన తహసీల్దారు వెంకటసుబ్బయ్య వెంటనే స్పందించి ,హెచ్చరిక బోర్డులను తొలగించిన ప్రదేషమును పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ అధ్యర్యములో మంగళవారం రెవెన్యూ సిబ్బంది ముళ్ల కంచను తొలగించారు.కంచను తొలగించడంతో స్థానికులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా అధికారులు ఆక్రమణలో వున్న చుట్టూ వున్న ముళ్ల కంచను కూడా తొలగించి చుట్టూ ఫిన్సింగ్ గుంత తీసి మరల ఆక్రమణకు గురి కాకుండా వాగును కాపాడాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యకమములో విఆర్వో నాయబ్ రసూల్,సర్వేయర్ నవదీప్,వి ఆర్ ఏ మహేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# 2న కడపలో ఈద్ మిలాప్ జాతీయ స్థాయి ఉర్దూ కవి సమ్మేళనం

## సయిూద్ నజర్ పుస్తక "గమ్ కి ధర్తీ" ఆవిష్కరణ సభ



కడప సిటీ మేజర్ న్యూస్ బజ్మె జకి మరియు అమీరున్నిసా విద్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల బుధవారం సాయంత్రం 6.30 గంటలకు కడప నగరంలోని రవీంద్ర నగర్ లోని యుఎస్ కళ్యాణ మంటపం లో జాతీయ స్థాయి ఉర్దూ కవి సమ్మేళనం మరియు ప్రముఖ ఉర్దూ కవి సయిూద్ నజర్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు రిటైర్డ్ విసి ముజఫ్ఫర్ షహమీరీ అబ్దుల్ హఖ్ యునివర్శిటి కర్నూలు, రిటైర్డ్ ఉర్దూ ఆచార్య ఖాసీం అలి ఖాన్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ లు పాల్గొంటారు. ముషాయిరా సదర్ గా బజ్మె హస్సాన్ అధ్యక్షులు మౌలాన ఇస్హాక్ అలి. వ్యాఖ్యతగా అన్వర్ హాది వ్యవహరిస్తారు. సర్ధార్ సాహిర్ స్వాగతం పలు కుతారని తెలిపారు. కడప 16 మంది స్థానిక ఉర్దూ కవులు లతో పాటు వివిధ రాష్ట్రాల ప్రముఖ ఉర్దూ కవులు డాక్టర్ రాజెశ్ గుప్త( ఢిల్లీ )ముస్టాక్ అహ్సాన్, రియాజ్ కాయిల్, సాజిద్ రబ్బాని (నాగ్పూర్) నజీబ్అహ్మద్ (హైదరాబాద్) షాహిద్(మద్రాసు) షేక్ హబీబ్( బెంగళూరు) ఆరిఫ్ అమీని (కదరి) డాక్టర్ ఇమాం ఖాసీం సాఖి, హాషిం తలీఖ్(రాయచోటి ) లు పాల్గొంటారు. కవితాగానం అనంతరం కవుల కు సన్మానం ఉంటుందని తెలిపారు. కవి, రచయిత సయిూద్ నజర్ వ్యక్తిత్వం, సాహితి సేవలు అన్న అంశంపై ఆరుగురు ఉర్దూ సాహితి పరిశొధకులు పరిశోధన పత్రాలు సమర్పిస్తారని అన్నారు. తరువాత రచయిత కు ఘనంగా సన్మానిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ కవులు, రచయితలు, సాహితి వెత్తలు ఉర్దూ సాహితి ప్రియులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

చెన్నూరు మేజర్ న్యూస్: మండల సర్వ సభ్య సమావేశం బుధవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు తెలిపారు.ఈ సమావేశం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు.సమావేశంలో రోడ్లు,పారిశుధ్యం,విద్యా, వైద్యం,విద్యుత్తు,వ్యవసాయం,ఉపాధి,స్త్రీ శిశు సంక్షేమ,స్వయం సహాయక సంఘలూ,గృహ నిర్మాణం,పశు వైద్యం, మొదలగు అన్ని శాఖల అధికారులతో సమీక్ష జరుగుతుందన్నారు. కావున ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో ఈ సమావేశానికి తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. అంతేకాకుండా జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు,మండల కో-ఆప్షన్ సభ్యులు,సర్పంచులు హాజరుకావాలని కోరారు.

# వృషభ రాజుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



మైలవరం మేజర్ న్యూస్: మండల పరిధిలోని వద్దిరాల సుంకులమ్మ పరంజ్యోతి అమ్మవారి మహెూత్సవం సందర్భంగా వృషభ రాజుల బండలాగుడు పోటీలను జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ ప్రారంభించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఉగాది తిరుణాల సందర్భంగా బండలాగుడు పోటీలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుంచి సీనియర్స్ భాగంలో ఎడ్ల జతలు వచ్చాయి. బండలాగుడు పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. తలమంచి పట్నం ఎస్ఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ పర్యటన

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నేడు ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారని బిజెపి పట్టణాధ్యక్షుడు వంకదార నరేంద్ర రావు తెలిపారు. మంగళవారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ రెండవ తేదీ బుధవారం బిజెపి వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షునిగా జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం కడప పట్టణంలోని ఏపీ టూరిజం హరిత హెూటల్ నందు జరగనున్న నేపథ్యంలో, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు వై సత్యకుమార్ హాజరుకానున్నారని కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు క్రియాశీలక కార్యకర్తలు ముఖ్యంగా ప్రొద్దుటూరు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సిందిగా పిలుపునిచ్చారు. ప్రమాణ స్వీకార అనంతరం మంత్రి వై సత్యకుమార్ సాయంత్రం నాలుగు గంటలకు ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని కానపల్లి గ్రామ కె3 సచివాలయ సముదాయాన్ని లాంచనంగా ప్రారంభిస్తారు. అనంతరం టిబి రోడ్డు లోని డాక్టర్ స్వరూప్ కంటి ఆసుపత్రి సందర్శన, అటుపై సాయంత్రం 05:30 గంటల ప్రాంతంలో ప్రొద్దుటూరు స్థానిక బుడ్డాయిపల్లి నందు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, 6:30 గంటల ప్రాంతంలో స్థానిక రాయల్ కౌంటీ నందు శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ వారి 20వ వార్షికోత్సవ వేడుకల నందు పాల్గొంటారని వివరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు, క్రియా శీలక కార్యకర్తలు, బిజెపి సభ్యుల, అభిమానులు కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్, ముత్యాలు శ్రీశ్రీ, కార్యదర్శులు హరికృష్ణ, చిన్న, సీనియర్ నాయకులు పరమేశ్వరరావు, నారాయణ, మురళి పాల్గొన్నారు.



# ముగిసిన పది పరీక్షలు

## చివరి రోజు 12 మంది విద్యార్థుల గైర్హాజరు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం జరిగిన సోషల్ పరీక్షతో ముగిశాయి. కాగా చివరి రోజు విద్యార్థులు ఉత్సాహంగా సెంటర్ వద్దకు చేరుకుని పరీక్ష రాశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలో ఏర్పాటు చేసిన 23 సెంటర్లకు గానూ 3770 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వుండగా 3758 మంది హాజరవ్వగా 12 మంది గైర్హాజరయ్యారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని వివరించారు. కాగా ఈ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 17వ తేదీ సోమవారం నుండి ప్రారంభమైన విషయం విదితమే.

# చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్స్ యాక్ట్ కింద కఠిన చర్యలు



పులివెందుల మేజర్ న్యూస్ 18 సంవత్సరాలు చిన్న పిల్లలపై అత్యాచారాలు మానభంగాలు అగైతాలకు పాల్పడితే ఫోక్స్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని జూనియర్ సివిల్ జడ్జి ఎం. చంద్రశేఖర్ రెడ్డి జూనియర్ సివిల్ చర్చ్ పులివెందుల పేర్కొన్నారు మండల కేంద్రమైన పులివెందుల ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతి గృహము నందు మంగళవారం మధ్యాహ్నం హాస్టల్ నందు పులివెందుల మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగినది కమిటీ చట్టాలపై అవగాహన కల్పి స్తూ ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చిన్నపిల్లలపై రోజురోజుకు అత్యాచారాలు అఘాయిత్యాలు జరుగుతున్నాయి వాటిని నిరోధించుట కొరకు సుప్రీంకోర్టు 2012 నవంబర్ 12వ తేదీన పోక్స్ యాక్ట్ ప్రవేశపెట్టినారు. ముఖ్యంగా విద్యార్థినులను తాకే విధానంలో గుడ్ టచ్ టచ్ ఉంటాయి అన్నారు ఫిర్యాదు చేస్తే కోర్టులో చుట్టూ తిరగా ల్సింది వస్తుందని భయపడా ల్సిన అవసరం లేదు జడ్జీలకు కానీ వార్డెన్ కానీ మీ తల్లిదండ్రులు గాని విషయం తెలిపితే పోలీసు వారి కంప్లైంట్ ఇచ్చిన తగు చర్యలు తీసుకుంటారు అని తెలియజేశారు విద్యార్థినులు ధరించే దుస్తులు కూడా మంచిగా ఉండాలి ఎవరికి భయపడాల్సిన పనిలేదు ఇందులో పాల్గొన్నవారు. జూనియర్ సివిల్ జడ్జి ఎం. చంద్ర శేఖర్ రెడ్డి చైర్మన్ మరియు జూనియర్స్ జడ్జి మరియు అడ్వకేట్ వి కిషోర్ కుమార్ రెడ్డి. పాలగిరి ప్రకాష్ వార్డెన్ కళావతి విద్యార్థినులు పోలీస్ కానిస్టేబుల్ శ్రీధర్ పాల్గొన్నారు మీకేమన్నా సమస్యలుంటే 15 00 నెంబర్ కు ఫోన్ చేసిన లేదా 100 ఫోన్ చేసిన తక్షణమే చర్యలు తీసుకొన బడుతాయి అని కూడా తెలిపినారు విద్యార్థిని కూడా తల్లిదండ్రులకు విధేయత ఉండి మంచిగా చదువుకొని వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మంచి ఉన్నత చదువులు చదివి ఉన్నత పొజిషన్లో ఉండాలని కూడా ఆయన తెలియజేసినారు.

# జమిలి ఎన్నికలు పిచ్చి తుగ్లక్ చర్య

## అసాధ్యం... అనవసరం - డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

**కడప, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ సవరణ చేసి దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని ఎన్నికలు జమిలి ఎన్నికలు నిర్వహించాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారం కడపలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జమిలి ఎన్నికల ద్వారా కలిగే ప్రయోజనాలను దేశ ప్రజలకు చెప్పాలని బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా చెప్పడం గర్హనీయమన్నారు.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ప్రధానంగా ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం అందుకు లోక్ సభ, రాజ్యసభలో మూడింట రెండు వంతులు మెజారిటీ కావాలి. ప్రస్తుతం లోక్సభలో 69 మంది రాజ్యసభలో 43 మంది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంకు సభ్యులు తక్కువగా ఉన్నారన్నారు. జమిలీ ఎన్నికల వలన ప్రభుత్వానికి ఎన్నికల ఖర్చు తగ్గుతుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా అభివృద్ధి కుంటుపడుతుందని బిజెపి నాయకులు చెప్పడంలో వాస్తవం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం బడ్జెట్లో ఎన్నికల ఖర్చు 0.0001 శాతం. ఇది చాలా స్వల్పం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆమాత్రం ఖర్చు చేయడం అవసరం. ఎన్నికలే లేకపోతే అసలు ఖర్చే ఉండదు అన్నట్లుంది బిజెపి వాలకం. ఎన్నికల ప్రవర్తన నియమావళి వల్ల ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం ఆగడం లేదు అప్పటికే ఉన్న పథకాలన్నీ కొనసాగుతాయి కొత్త పథకాలు ప్రవేశపెట్టాలంటే ఎన్నికల కమిషన్ ఆమోదంతో ప్రారంభించవచ్చు. ఒకే దేశం ఒకే ఎన్నిక అన్న నినాదం చివరికి నియంత్రత్వానికి దారితీసి, ఒకే దేశం... ఎన్నికలు లేని దేశం స్థాయికి పోతుందని ఎద్దేవా చేశారు. అవినీతి విస్తృతం అవుతుంది. ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రంలో ఎన్నికలను ఒకే సారి నిర్వహించలేని ప్రభుత్వం దేశమంతా ఎన్నికలు ఒకేసారి నేను నిర్వహిస్తానడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన అమెరి




కాలో సైతం జమిలి ఎన్నికలు లేవు. కాబట్టి జమిలి ఎన్నికల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. పేదరికం మీద పి-ఫోర్ అస్త్రం అని రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించడం అనేక అనుమానాలకు దారితీస్తుంది ఇది క్విడ్ ప్రోకో కు దారితీస్తుందేమోనని అనుమానాలు అనేకమంది వ్యక్తపరుస్తున్నారు. పారిశ్రామికవేత్తలు, ధనవంతులు ఎరనువేసి చేపను పట్టే ప్రయత్నం చేస్తారేమోనన్న అనుమానాలు వస్తున్నాయన్నారు. 1975 లోని నాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాల సంఖ్య 60 శాతం నుండి 10% కు తగ్గింది. ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తే పేదరికం రూపుమాపవచ్చని తులసి రెడ్డి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ధనవంతులు తమ ఆదాయంలో రెండు శాతం సమాజం కోసం ఖర్చు పెట్టాలని ఇప్పటికే ఉంది. దీన్ని అమలు చేస్తే సరిపోతుంది ఏది ఏమైనా పిఫోర్ విధానము క్విడ్ ప్రో కు దారి తీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# రెవెన్యూ సిబ్బంది జవాబుదారి తనంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## గ్రామాలను గోల్డెన్ విలేజ్‌లుగా తీర్చిదిద్దాలి

## డిఆర్ఓ, రెవెన్యూ డివిజన్ల అధికారులతో సమీక్ష సమావేశం

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పరిష్కారానికి మరింత జవాబుదారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో పిజిఆర్ఎస్ అర్జీలు, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, గ్రామ సభలు, తదితర రెవెన్యూ సమస్యలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.... పిజిఆర్ఎస్ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ర్యాంకింగ్ మరింత మెరుగుపడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలపై మరింత చిత్తశుద్ధితో పనిచేసి సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. నాలుగు డివిజన్ల పరిధిలోని ఆర్డీవోలు ఆయా మండలాల్లోని గ్రామాలను ప్రణాళికాబద్ధంగా ఎంచుకొని సమస్యలను క్రోడీకరించుకొని రికార్డులన్నింటినీ రీవెరిఫై చేసి ఎటువంటి సమస్యలు లేని గోల్డెన్ విలేజ్ గా తీర్చిదిద్దాలన్నారు.ఇందుకోసం రెవెన్యూ సిబ్బందిని టీములుగా ఏర్పడి ఆయా గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలను నిబద్ధతతో పరిష్కరించాలన్నారు. ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఆరు నెలలు, ఒక సంవత్సరం పాటు ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించుకొని ఆయా సమస్యలపై పారామీటర్ లు తయారుచేసుకొని సర్వే నెంబరు ప్రకారం రెవెన్యూ రికార్డులను పరిశీలించి సమస్యలు లేని గ్రామాలుగా మార్చాలన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రతి ఒక్క గ్రామాన్ని రెవెన్యూ సిబ్బంది ఫీల్డ్ విజిట్ చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ ఆడిట్ జరగాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మండలాల్లో ఆయా గ్రామాలకు సంబంధించి వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీలు అన్నింటినీ పరిశీలించి ఏ అంశాలకు సంబంధించిన అర్జీలు వచ్చాయో క్రోడీకరించుకోవాలని సూచించారు. అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అలాగే రీసర్వే జరిగిన గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని పిపిటి ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఉన్న మిగులు భూములు, చుక్కల భూములు, ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు అన్ని సమస్యలకు పూర్తి పరిష్కారం చూపాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,బద్వేల్ చంద్రమోహన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, ,కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భూమి పూజ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్‌కు ఆహ్వాన పత్రిక



**పోరుమామిల్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణ సమీపంలోని టేకూరుపేట రోడ్డులో గల బండినరవ ప్రాంతంలో 108 శివలింగాలతో ఏప్రిల్ నెల 13వ తేదీ ఆదివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన శ్రీ నందీశ్వర స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డికి దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు.

# ముగిసిన పదవ తరగతి పరీక్షలు



**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు నేటితో ముగిసాయి గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ ఒకట న సోష ల్ పరీక్షతో ముగిశాయి ఎంతో ఒత్తిడిని ఎదుర్కొని పరీక్షలను వ్రాసిన విద్యార్థిని విద్యార్థులు నేటితో ఆ ఒత్తిడికి విరామం పలకనున్నారు. పరీక్షలు మొదలైనప్పటి నుంచి నిరం తరం ఎంతో ఒత్తిడితో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులను చదువుకోమని చెప్పి మరి పరీక్షలు రాసేలా చేశారు. పరీక్షలను ఎంతో శ్రద్ధగా రాసినటువంటి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు పూర్తి అవడంతో ఎంతో ఆనందంతో ఉన్నారు. 25న పరీక్ష ఫలితాలు రానున్నాయి.

# విజిబుల్ పోలీసింగ్‌తో.. ప్రజల భద్రతకు భరోసా




**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలో పేతం చేయాలని జిల్లా పోలీ సులకు కడప జిల్లా ఎస్పీ ఇ. జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల న్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరి మితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్ప వని సూచించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# మూగజీవాల సంరక్షణకు ప్రభుత్వం కృషి

## డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి

**చెన్నూరు, మేజర్‌న్యూస్** గ్రామీణ ప్రాంతాల్లోని మూగజీవాలను సంరక్షించడంతోపాటు వాటి దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డ్వామాపీడీ ఆదిశేష రెడ్డి అన్నారు. ఈరోజు మండలంలోని కొండపేట గ్రామంలో పశువుల దాహార్తి తీర్చేందుకు నీటితొట్లనిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పశువులు మేత కోసం వెళ్ళిన సమయంలో మండే ఎండలలో వాటి దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా తోట్లు నిర్మించడంతోపాటు వాటికి నీళ్లు నింపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాకు 714 నీటి తొట్లు మంజూరయ్యా యన్నారు. ఇందులో చెన్నూరు మండలానికి 9 నీటి తొట్లు మంజూరయ్య అన్నారు. ఒక్కో తొట్టికి సుమారు 33,200 ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నీటి తొట్లను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య జిల్లా అధికారి శారదమ్మ, ఏడి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, ఏపీవో శైలజ, ఈవో పి ఆర్ డి సురేష్ బాబు, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, టిడిపి నేతలు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, మన్యం మోహన్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు